జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com


సోమవారం | 30-6-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 383 పేజీలు: 4 వెల : రూ.7

# తల్లికి.. వందనం తంటాలు!

* పలువురు తల్లులకు అందని నిధులు * మరికొందరికి రూ.13వేలు కన్నా తక్కువ జమ అయిన వైనం * కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తల్లులు * రెవెన్యూ, విద్యుత్, సచివాలయ అధికారులు, సిబ్బంది తీరుపై విమర్శలు * ప్రభుత్వానికి చెడ్డపేరు



**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** జిల్లాలో చాలామందికి అర్హత ఉన్నా తల్లికి వందనం పథకం వర్తించలేదు. దీంతో విద్యార్థుల తల్లులు ఆందోళన చెందుతున్నారు. సచివాలయాలు, రెవెన్యూ, విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినప్పటికీ వారి సమస్యను పరిష్కరించే వారు కరువయ్యారు. జిల్లాలో తల్లికి వందనం పథకం కింద 2,28,659 విద్యార్థులకు సంబంధించి.. 1,52,563 మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం ఇటీవల రూ.13వేల చొప్పున నగదు జమ చేసింది. మిగతా వారిని అనర్హులుగా ప్రకటించడంతో వారంతా కంగుతిన్నారు. ఈ పథకానికి సంబంధించి ముందుగా సచివాలయాల వారీగా అనర్హుల జాబితా ప్రకటించింది. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, ఆదాయపు పన్ను కడుతున్నవారు, 300 యూనిట్ల కంటే అదనంగా విద్యుత్ వాడుతున్నవారు, నాలుగు చక్రాల వాహనం కలిగిన వారు, భూములు అధికంగా ఉన్నవారు వంటి కారణాలతో అనర్హులుగా చూపింది. అయితే ఇందులో చాలామంది నిరుపేద, సామాన్యులు ఉన్నారు. 300యూనిట్ల విద్యుత్ వాడకాన్ని, అధిక భూమిని సాకుగా చూపిస్తు అధికారులు నిధులు జమ చేయకుండా నిలిపివేశారు. దీంతో వారంతా లబోదిబోమంటున్నారు. ఏడాది కాలంలో తాము చెల్లించిన విద్యుత్ బిల్లులు తీసుకెళ్లి.. సచివాలయ సిబ్బంది వద్ద మొర పెట్టుకుంటున్నారు. తక్కువ భూములు ఉన్న వారికి ఎక్కువ భూములు



6eb1a48


ROR1b Report

| జిల్లా: శ్రీకాకుళం | | | | మండలం: TEKKALI - టెక్కలి | | | | గ్రామం: | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | ఖాతా నెం. | పట్టాదారుని పేరు – (తండ్రి /భర్త పేరు) | L.P Number | పాత సర్వే నెంబరు / సబ్ డివిజన్ | ULPIN | భూమి స్వభావము | భూమి ఉప స్వభావము | భూమి వర్గీకరణ | భూమి ఉప వర్గీకరణ |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 486 | అంది రామకృష్ణ / సత్యనారాయణ | 1000 | 111-6 | - | పట్టా / జిరాయితీ భూమి | -/- | మెట్ట / మెరక / ఖుష్కి | పట్టాదారు / |
| 2 | 486 | అంది రామకృష్ణ / సత్యనారాయణ | 1404 | 89-7B | - | పట్టా / జిరాయితీ భూమి | -/- | మెట్ట / మెరక / ఖుష్కి | పట్టాదా/ |

ఈ రెవిన్యూ రికార్డు ను మీ భూమి వెబ్ సైట్ నుండి .24/06/2025 6:07 pm తేదీన

The information contained made available through this web site is for information on authenticated copy for producing in any court or for enforcing any legal claims etc by the Government of Andhra Pradesh in this context.

ఉన్నట్టు మీ భూమి పోర్టల్‌లో చూపించడంతో దీనినే అధారంగా తీసుకొని 50 శాతం తల్లులు ఖాతాలలో తల్లికి వందనం నగదు జమ కాలేదు. దీంతో తల్లులు సచివాలయం, రెవెన్యూ కార్యాలయం చుట్టూ పట్టాదారు పాస్ పుస్తకాలతో తిరుగుతున్నారు. 13 సెంట్లు భూమి ఉన్న వారికి 13 ఎకరాలు ఉందని, 24 సెంట్లు భూమి ఉన్న వారికి 24 ఎకరాలు ఉందని కారణాలను సచివాలయ అధికాకెలు చూపించడంతో తల్లులు కంగుతింటున్నారు. వారి అధార్ కార్డు పరిశీలించి చూడగా తమకు ఎంత భూమి ఉందో అంతే చూపించడంతో 1బి ధరఖాస్తు చేయగా భూమి వివరాలు రాకపోవడంతో వారు తమకు ఉన్న వాస్తవ భూమి వివరాలతో



సచివాలయంలో, గ్రీవెన్స్ లో అర్హత పత్రాలు అందించారు. అయితే సచివాలయ గ్రీవెన్స్యాలో డిజిటల్ అసిస్టెంట్ వీటిని నమోదు చేసుకున్నారు, వీఆర్ఓ లాగిన్‌కు పంపించాల్సి ఉంది. ఈ వివరాలు ఎవరికి వెళుతున్నాయనే విషయం అడిగితే తమకు తెలియడం లేదని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు చెబుతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా సొంత గ్రామంలో ఉపాధి లేక ఇతర ప్రాంతాలలో కొంత మంది కొన్ని పట్టణాలలో నివసిస్తున్న వారు విషయం తెలుసుకొని వారి సొంత గ్రామం సచివాలయం చేరుకొని తమకు అంత భూమి లేదని ఎలా వచ్చిందని అధికారులకు నిలదీశారు. ఇటీవల బదిలీపై వచ్చిన వీఆర్‌వోలకు బాధితులు ప్రశ్నించగా మాకు తెలియదనే సమాధానం వస్తుండడంతో వారు అవాక్కయ్యారు. దీంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక తల్లులు ప్రభుత్వాన్ని ఆడిపోసుకుంటూ వెనుదిరుగుతున్నారు. అలాగే మరికొంతమందికి రూ.13వేలు కాకుండా రూ.10,500 పడడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక విద్యార్థుల తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లికి వందనం నిధులు జమకాని వారు ఈనెల 30లోగా సచివాలయాల్లో దరకాస్తు చేసుకుంటే నిధులు జమ చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల ప్రకటించినా.. సచివాలయాల్లో సిబ్బంది నిర్లక్ష్యం, అలసత్వం పట్ల విద్యార్థుల తల్లులు ఇబ్బందులు పడుతున్నారు.

## చాకిపల్లి సచివాలయ సిబ్బంది తీరు మరీ దారుణం..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గమైన టెక్కలి మండలం చాకిపల్లి పంచాయతీలోని సచివాలయ అధికారులు, సిబ్బంది పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. సమస్యలను పరిష్కరించకుండా తమ చుట్టూ తిప్పించుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఎవరికివారు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సచివాలయ సిబ్బంది తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని కూటమి నాయకులు సైతం విమర్శలు చేస్తున్నారు.



## కూర్మావతారంలో జగన్నాథుడు

* దర్శించుకున్న భక్తులు

4లో

# మంగళగిరిలో.. ఎమ్మెల్యేల సందడి

**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. కేంద్ర మంత్రి, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఆమదాలవలస ఎమ్మెల్యే







కూన రవి కుమార్‌తో పాటు టీడీపీ శ్రీకాకుళం జిల్లా మాజీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, తదితరులు హాజరయ్యారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గైర్హాజరయ్యారు. ఎమ్మెల్యేలంతా మంగళగిరిలో సీఎం చంద్రబాబు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబుతో కలిసి నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.



## 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై.. 3న సమావేశం


* వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

4లో

## సీదిరిపై గుర్రు

* మాజీ మంత్రికి చెక్ పెట్టేందుకు సీనియర్ల యత్నాలు
* మాజీ స్పీకర్‌ను కలిసి కొందరు సీనియర్లు మంతనాలు

4లో



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## శక్తిపై అవగాహన

**శ్రీకాకుళం క్రైం, జూన్ 29 (వార్త):** పాతపట్నం మండలం తెంబూరులో శనివారం శక్తి యాప్‌పై పోలీసులు అవగాహన కల్పించారు. శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉంటుందని తెలిపారు. ఆపద సమయంలో ఈ యాప్‌ను ఉపయోగిస్తే తక్షణం పోలీసుల సాయం అందుతుందని చెప్పారు. ప్రతి మహిళా ఈ యాప్‌ను తమ సెల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శక్తి టీఎం ఇన్‌చార్జీ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.







# ఎక్కడికక్కడే కిక్కు

*** బెల్టు బాబుల బరితెగింపు * పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు * ఏరులై పారుతున్న మద్యం * అధిక ధరలకు మద్యం విక్రయాలు * బెల్టులకు మద్యం సరఫరా చేస్తున్న షాపుల నిర్వాహకులు * మామూళ్ల మత్తులో కళ్లుమూసుకున్న ఎక్సైజ్, పోలీసులంటూ విమర్శలు**

**సరుబుజ్జిలి, జూన్ 29 (వార్త):** రాష్ట్రంలో ఎక్కడ బెల్టు షాపు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించినప్పటికీ ఎక్సైజ్, పోలీసు అధికారులకు పట్టనట్టు ఉంది. సరుబుజ్జిలి మండలంలో మాత్రం ఏ గ్రామంలో చూసినా బెల్టుషాపులే కనిపిస్తున్నాయి. గ్రామాల్లో మంచినీటి కొరత ఉందేమోగాని.. మద్యానికి కొరత లేదు. చిన్నచిన్న బడ్డీల్లో సైతం మద్యం పుష్కలంగా దొరుకుతుంది. లైసెన్స్ మద్యం షాపుల నిర్వాహకులే బెల్టుషాపులకు తమ తమ వాహనాల్లో మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులు లైసెన్సు మద్యం షాపులకు వెళ్లనవసరం లేదు. ప్రతిరోజూ రాత్రి 8 గంటల తర్వాత లైసెన్స్ షాపుల నుండి బెల్టు షాపులకు సరుకులు సరఫరా అవుతున్నట్టు తెలుస్తోంది. కొన్ని గ్రామాలలో వేలంపాట వేసి ఊరికి కొంత సొమ్ము కట్టి, మందుబాబులకు అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గంజాయి, మత్తు పదార్థాలు, దొంగతనాల నివారణపై దృష్టి సారిస్తున్న జిల్లా పోలీసు అధికారులు.. బెల్టు షాపుల నిర్వహణపై ఉక్కుపాదం ఎందుకు మోపడం లేదో అర్థం కావడం లేదని కొందరు వాపోతున్నారు.





## శ్రీముఖలింగంలో నవంబర్ 9న బాలి యాత్ర

**జలుమూరు, జూన్ 29 (వార్త):** శ్రీముఖలింగంలోని మధుకేశవస్వామి సన్నిధిలో నవంబర్ 9న బాలి యాత్ర నిర్వహించనున్నామని నిర్వాహక కమిటీ సభ్యులు డాక్టర్ జీవితేశ్వరరావు, హెచ్‌వీదొర తెలిపారు. ఆదివారం శ్రీముఖలింగేశ్వర స్వామి సన్నిధిలో నిర్వాహక కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్రను అధికారికంగా నిర్వహించాలన్నారు. గత ఏడాది జరిగిన లోపాలను సరిచేసుకుని ముందుకుపోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకుముందు బాలి యాత్ర నిర్వహించేందుకు వంశధార నదిలోని ఘాట్లను పరిశీలించారు. సమావేశంలో ఎంపీటీసీ కె హరిప్రసాద్, బివి రమణ, బి యోగేశ్వరరావు, డాక్టర్ సంపతి రావు జగదీష్, పి రవికుమార్, పి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చట్టం అందరకూ.. ఒకేలా ఉండదా?



**సరుబుజ్జిలి, జూన్ 29 (వార్త):** సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట వైపు వెళ్తున్న వంశధార కుడి కాలువపై ఉమా రామలింగేశ్వర ఫ్లై యాష్ బ్రిక్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీలో కొంత భాగం వంశధారలో ఉందని రెవిన్యూ సిబ్బంది తొలుత ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేశారు. ఆ తర్వాత సర్వే చేసి ఎంత భాగం ఉందో అక్కడ మార్క్ చేశారు. సరుబుజ్జిలి పాలకొండ రోడ్డులోని వంశధార కాలువ గట్టుపై బ్రిక్ ఫ్యాక్టరీని ఓ వ్యక్తి ఏర్పాటు చేశాడు. దీనిపై కొందరు వంశధార అధికారులకు, రెవెన్యూ అధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. వారు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయని సీపాన తవిటినాయుడు వాపోయాడు. చట్టం అందరికీ ఒక్కటే అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తవిటినాయుడుతో పాటు స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయమై జిల్లా గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయనున్నట్టు వారు పేర్కొన్నారు.

## జగన్నాథ రథం తయారీకి కొరికాన విరాళం

**ఎల్ఎన్‌పేట/హిరమండలం, జూన్ 29 (వార్త):** లక్ష్మీనర్సుపేట గ్రామంలో జగన్నాథస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న రథం ఆరేళ్లుగా శిథిలావస్థకు చేరింది. గ్రామస్థులు కొందరు ఈవిషయాన్ని పాతపట్నం జనసేన నాయకురాలు కొరికాన భవాని దృష్టికి ఇటీవల తీసుకువెళ్లారు. దీంతో ఆమె స్పందించి కొత్త రథం తయారీకి తనవంతు సాయంగా ఆరు లక్షలు విరాళాన్ని అందజేశారు. ఈ కొత్త రథంపైనే జగన్నాథ స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆహ్వానం మేరకు సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ రథ యాత్రలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కమిటీ సభ్యులు కొరికాన రవికుమార్‌ను దుశ్శాలువతో సత్కరించారు.



# 110 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

**భామిని, జూన్ 29 (వార్త):** భామిని మండలం గ్రామీణ వికాస్ సంఘం ద్వారా ఘణసర గ్రామంలో నిర్వహిస్తున్న కలం డ్రీమ్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన 110 మంది విద్యార్థులకు డాక్టర్ ప్రసన్నకుమార్, గుడ్ల కృష్ణారావు, సాసుపల్లి కాశి బాబు నాయుడు సర్టిఫికెట్లను అందజేశారు. మారుమూల గ్రామంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని గుడ్ల కృష్ణారావు అన్నారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంప్యూటర్ నాలెడ్జ్ అనేది ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ వికాస్ సంఘం ప్రతినిధులు ఘనసర గ్రామంలో రోగులకు ఉపయుక్తంగా ఉండేందుకు గాను రెండు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లను అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో కలం డ్రీమ్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీలోకి చేరికలు

**కొత్తూరు, జూన్ 29 (వార్త):** శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలోని వసప, ఉప్పరపేట గ్రామాల నుండి సుమారు 60 కుటుంబాలు బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా తేజేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల పలువురు బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాద్, వసప సర్పంచ్ వలరౌతు ఆఫీస్, మండ రామమూర్తి, మండల పూర్వ అధ్యక్షులు సిహెచ్ నరసింహామూర్తి, క్రియాశీలక సభ్యులు జాన్ కటారి, కాపల దమయంతి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్‌కి బాత్‌లో బీజేపీ నేతలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని మండలంలోని వసప గ్రామ పంచాయతీలో బీజేపీ నాయకులు మండ రామ్మూర్తి నివాసంలో ఆదివారం బీజేపీ నేతలు తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షులు బురడా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాద్, పూర్వ మండల అధ్యక్షులు సిహెచ్ నరసింహామూర్తి, వసప సర్పంచ్ వలు రౌతు ఆఫీస్, బీజేపీ నాయకులు మండ రామ్మూర్తి, కాపలా దమయంతి, బూత్ అధ్యక్షుడు అప్పలరాజు, ఇతర క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా కాటమ్మ తల్లి సంబరాలు

**పలాస, జూన్ 29 (వార్త):** మినీ ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో కాటమ్మ తల్లి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పూజలు చేశారు. గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ అమ్మవారి కరుణ కృప కలిగి ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో దేవుని కృపతో పాడిపంటలు పండాలని, యూనియన్ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జనా మోహన్, ఉపాధ్యక్షులు అడపా మేఘనాధ్, సెక్రటరీ పిట్టా రాజేష్, కోశాధికారి సనపల అమ్ములు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





## పారిశుధ్య కార్మికులతో చర్చలు సఫలం

**పలాస, జూన్29(వార్త):** పారిశుధ్య కార్మికులతో చర్చలు సఫలమయ్యావని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వెల్లడించారు. ఆదివారం రాత్రి కార్మికులతో ఆయన భేటీ అయ్యారు. ఈనెల 26వ నుండి పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు వారితో పలు సమస్యలపై చర్చించారు. ఔట్సోర్సింగ్ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, విశాఖపట్నంలోని రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో సాంకేతిక పరమైన కారణాలతో ఏళ్ళ తరబడి ఉండి పోవటం, ఆరుగురు చనిపోయిన కార్మికుల స్థానే వారి వారసులకు ఉద్యోగాల కల్పనలో జరుగుతున్న జాప్యం, పారిశుధ్య పనుల నిర్వహణ కొరకు తగినన్ని ఏర్పాట్లపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నారు. దీంతో సోమవారం నుంచి తాము విధుల్లో చేరుతున్న కార్మికులు తెలిపారు.


## రోణంకి కృషి అభినందనీయం



**పలాస, జూన్29(వార్త):** పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ రోణంకి సీతారామ నాయుడు సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని శ్రీకాకుళం, టెక్కలి డిపో మేనేజర్లు హనుమంతు అమరసింహుడు, శర్మ, ఎన్ శ్రీనివాసరావు అన్నారు. పలాస ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న డిపో మేనేజర్ రోణంకి సీతారామ నాయుడు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పలాస డిపో ఆర్టీసీ యూనియన్లు ఆధ్వర్యంలో సీతారామ నాయుడు, దమయంతి దంపతులకు ఘనంగా సన్మానించారు. ముందుగా కాశీబుగ్గ బస్టాండ్ నుంచి పలాస ఆర్టీసీ డిపో వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ, తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం డిపోలో పని చేసే సమయంలో ఆర్టీసీ సంస్థ లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయడంతో అప్పటి ఆర్టీసీ ఎండీ సాంబశివరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు. ఆర్టీసీ యూనియన్లు, అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించే వ్యక్తి రోణంకి సీతారామ నాయుడు అని కొనియాడారు. అనంతరం డిపో మేనేజర్ సీతారామ నాయుడు మాట్లాడుతూ తాను 38 ఏళ్ళు ఆర్టీసీ సంస్థలో పని చేశానని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ఆరు ప్రాంతాల్లో అక్కడ ఉద్యోగులు, ఆర్టీసీ యూనియన్లు సహాయ సహకారాలతో డిపోలు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఆర్టీసీ సంస్థలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను పదవి విరమణ చేపట్టిన అనంతరం ఉద్యోగులు, యూనియన్లుకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కుమారుడు రోణంకి దవలేష్, భార్గవి, అల్లుడు మెట్ట శ్రావణ్, స్వర్ణ, శ్రీకాకుళం డిపో డిప్యూటీ ఇంజనీర్ రవి కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ డి కుమార్, అప్పలరాజు, ఎన్ ఎం ఎ అధ్యక్ష కార్యదర్శులు ఎ వి రావు, హెచ్ వి మూర్తి, డిప్యూటీ మేనేజర్ పినకాన సంతోష్ కుమార్, రామ్మోహన్ రావు, ఎస్ డి ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డి చంద్రశేఖర్ ఇంటికి మాజీ మంత్రి సీదిరి

**మందస, జూన్ 29(వార్త):** మందస పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వడ్డి చంద్రశేఖరం ఇంటికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వచ్చారు. వడ్డి చంద్రశేఖరం ఆహ్వానం మేరకు అప్పలరాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి, ఆయన ఇంటిలో సందడి చేశారు. నాయకులు, కార్యకర్తలతో హడావుడిగా మారింది. ఈ సందర్భంగా చంద్రశేఖరం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అప్పలరాజుతో ఫోటోలు తీసుకోవడానికి పలువురు ఆసక్తి చూపారు. అనంతరం ఆయన కార్యకర్తలతో కలసి మాట్లాడారు.




## వైసీపీ నూతన కార్యవర్గం ఎంపిక



**మందస, జూన్ 29(వార్త):** వైఎస్సార్సీపీ నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. మందస మండల వైస్ ప్రెసిడెంట్లుగా దుంపల వైకుంఠరావు, పులారి పితాంబరం, జనరల్ సెక్రటరీలుగా నాగేశ్వర్ బృందావన్, సురేష్ పాణిగ్రాహి, బత్తిని వెంకట్, పసుపురెడ్డి రాము, సెక్రటరీలుగా అగ్గున దేవేంద్ర, సవర రాము, గొరకల కేశవరావు, గుంపు జగదీష్ లను నియమించినట్టు పార్టీ అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు నూతన కమిటీ, పార్టీ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కలిశారు. తమకీ పదవులు రావడానికి కృషి చేసిన అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరికి ధన్యవాదాలు తెలిపిన మందస మండలం వైఎస్సార్సీపీ మండల కమిటీ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ నాయకులకు శుభాకాంక్షలను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.

### వైసీపీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం

**పలాస, జూన్ 29 (వార్త):** వైసీపీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని ఆ పార్టీ నూతన కమిటీ నాయకులు అన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆశీస్సులతో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడుగా నర్తు వెంకటరమణ నియమించబడ్డారు. ఆదివారం మాజీ మంత్రి స్వగృహంలో మాజీ మంత్రిని నర్తు వెంకటరమణ కలిసి కృత్ఞతలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు సైనికుల పనిచేస్తామని, రాబోయే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేసి అధికారంలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, పట్టణ పార్టీ కార్యదర్శి రంది రాజారావు, కింతల జనార్ధన, మల్ల నాని, ముద్దాపు శ్రీరాములు, ముద్దాపు నరసింహ, యాళ్ల సంతోష్, వంకల రాజు, నెయ్యల శివ, బద్రి శ్రీకాంత్, తలగాన గంగాధర్, సనపల కిరణ్, కొత్తపల్లి వాసు, ఉర్ణనా వెంకట్, రాపాక లక్ష్మణ్ పాల్గొన్నారు.



## 60 ఏళ్లు నిండిన జర్నలిస్టులకు

# పదివేలు పెన్షన్ ఇవ్వాలి

*** ఏపీ ఓల్డేస్ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ సంఘ అధ్యక్షులు కర్రి శంకర రెడ్డి**




**పలాస, జూన్29(వార్త):** జర్నలిజాన్ని వృత్తిగా నమ్ముకుని 60 ఏళ్లు వయోధిక పాత్రికేయులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పదివేల రూపాయలు పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర ఓల్డ్ ఏజ్ వర్కింగ్ జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షులు కర్రి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పలాసలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా వయోభారంతో వృత్తి నుండి విరమించుకున్న లేక పనిచేస్తున్న వయోధిక పాత్రికేయులకు పింఛన్ మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రమాద బీమా ఏ విధమైన షరతులు లేకుండా ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు మంజూరు, అక్రిడేషన్ కార్డులు, జిల్లా అక్రిడేషన్ కమిటీలు ఒక సభ్యునికి నియమాకం చేపట్టాలన్నారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి పి వి ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు, నాని, విశ్వేశ్వరరావు, కోశాధికారి బాగాది వాసు, కొండ అప్పారావు, సంపతి రావు విశ్వనాథం, దనేశ్వర మహారాణ, డి నాగరాజు, నందేటి చందన రావు, ఆశికిషోర్ కుమార్, రెడ్డి, డి నాగరాజు, శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ పాఢీ పదవీ విరమణ వేడుకలు




**ఇచ్ఛాపురం, జూన్ 29 (వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రబిన్ కుమార్ పదవి విరమణ వేడుక ఘనంగా జరిగింది. 40 సంవత్సరాలు ఉద్యోగం జీవితం భవిష్యత్ తరాలకు ఆయన ఆదర్శంగా నిలిచారని, ఆయన నిరదాంబర జీవితం, నిజాయితీ, నేర్పిన విలువలు, సమయపాలన, క్రమశిక్షణ నేటి యువకులకు ఒక పాఠం వంటిదని వక్తలు కొనియాడారు. ఆయన సేవలను వక్తలు ప్రశంచారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీరామ్మూర్తి, గోవిందమ్మ, శ్యాంబాబు, సుశాంత, జెన సత్యన్నారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు దుర్యోధన, నాగేశ్వరరావు, సంతోషకుమార్, శివకుమార్, సీతమ్మ, రాజేంద్ర త్రిపాఠీ, బృందావనం వర ప్రసాద్, తదితరులు పాల్గొని అతన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రబిన్ కుమార్ కుటుంబీకులు నివేదిత పాఢి, ఆంజనేయ పాఢి, అభినష్ పాఢి పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
**శ్రీకాకుళం**



## వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి విరాళం

**కొత్తూరు, జూన్ 29 (వార్త):** కర్లేమ్మ గ్రామ పంచాయతీ మహసింగి గ్రామంలో వెలసిన వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మండపం చుట్టూ స్టీల్ గ్రిల్స్ ఏర్పాటు చేసేందుకు విశాఖపట్నం నివాసితులైన బెల్లాన శ్రీనివాసరావు, భారతి దంపతులు దేవాలయానికి పది లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త గోగుల వరప్రసాద నాయుడు, రిటైర్డు ఉపాధ్యాయులు శెట్టి బానోజీరావు, ప్రధాన అర్చకులు బాలకృష్ణ శర్మ, రంగనాయకులు, శంకర్రావు పాల్గొన్నారు.



## 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై.. 3న సమావేశం

* వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్

**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ఇంటింటి ప్రచారంపై పార్టీ నాయకత్వం స్పష్టమైన కార్యాచరణను రూపొందించేందుకు జూలై 3వ తేదీన శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీకాకుళం అరసవల్లి రోడ్డులోని సన్‌రైజ్ హొటల్ వద్ద ఈ సమావేశం జరుగుతుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త కురసాల కన్నబాబు, జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో హామీలపై ప్రజలకు అసలైన వాస్తవాలను వివరిస్తూ, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ఈ ఐదు వారాల కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఆదర్శంగా నిలవాలని పార్టీ ఉన్నత నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుందని కృష్ణ దాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సీదిరిపై గుర్రు

* మాజీ మంత్రికి చెక్ పెట్టేందుకు సీనియర్ల యత్నాలు
* మాజీ స్పీకర్‌ను కలిసి కొందరు సీనియర్లు మంతనాలు

**శ్రీకాకుళం, జూన్ 29 (వార్త):** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు చెక్‌పెట్టేందుకు పలాస నియోజకవర్గ వైసీపీ నాయకులు పావులు కదుపుతున్నారు. వారంతా ఏకమై ఆయనకు చెక్ పెట్టేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సీనియర్లను కాదని, కొత్తవారికే సీదిరి ప్రాధాన్యతను ఇస్తున్నారని, తమకు కనీసం పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదంటూ వారంతా గుర్రుముంటున్నారు. శుక్రవారం పలాస వచ్చిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దువ్వాడ శ్రీధర్, సీనియర్ నాయకుడు మరడ భాస్కరరావుతో పాటు మరికొందరు కలిశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం. వచ్చే ఎన్నికల్లో సీదిరికి సీటిస్తే తాము కలిసి పనిచేయలేమని చెప్పినట్టు తెలుస్తోంది. సీదిరికి వ్యతిరేకంగా ఉన్న వారిని ఏకతాటిపైకి తెచ్చేందుకు అసమ్మతి నేతలు అడుగులు వేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తోంది. అయితే మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాత్రం తన పని ఆయన చేసుకుంటున్నారు. అసమ్మతి నేతలను పక్కన పెట్టి పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. నిత్యం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి సమస్యలపై పోరాటం చేస్తున్నారు.





## మొక్కలు నాటి.. సంరక్షించాలి

**మందస, జూన్ 29(వార్త):** భూమి మీద సకల జీవరాసులకు ఆక్సిజన్ అందించి, వాతావరణ సమతుల్యానికి అందరూ మొక్కలను నాటడంతో పాటు వాటిని తప్పనిసరిగా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మందస వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందస మండల పరిధిలో గల పొత్తంగి గ్రామ సంఘంలో వన సంరక్షణలో భాగంగా మహిళలతో మొక్కలు నాటించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చాలా సందర్భాలలో మొక్కలను నాటడం చేస్తున్నారే తప్ప, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోకపోవడం వల్ల ఈ భూమి మీద పచ్చదనం లోపించి వర్షాలు సకాలంలో పడకపోవడం, ఎండ తీవ్రత ఎక్కువై ఉష్ణోగ్రతలు బాగా పెరుగుతున్నట్లు వివరించారు. ఈ అన్ని సమస్యలకు కారణం నాటిన మొక్కలను బాధ్యతతో సంరక్షించకపోవడమే అని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు కాంతమ్మ, విజయ, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు రమేష్, మంగమ్మ, లీగల్ కోఆర్డినేటర్ తారకమోహన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు, పొత్తంగి వి.ఓ.ఏ.భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ శ్రీనివాసరావు దంపతులు ఉదారత



**మందస, జూన్ 29(వార్త):** మందస పట్టణంలోని ఐకానిక్ భవమైన శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూపురేఖలు దిద్దుకుంటోంది. పూర్వ విద్యార్థులు, దాతల సాయంతో శిథిలావస్థలో ఉన్న ముందు భాగంగా మళ్లీ పునఃవైభవాన్ని సంతరించుకుంటోంది. ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి కృషితో.. మందస హైస్కూల్ ఓల్డ్ బిల్డింగ్ రిస్టోరేషన్ ఫోరం ప్రతినిధులు తోడు కావడంతో నిర్మాణం పనులు పూర్తి కావస్తున్నాయి. ఈ తరుణంలో నిధులు కూడా అవసరం కాగా, దాతలు ముందుకు వచ్చి.. మందసలోని రాజుల కాలం నాటి అపురూపమైన భవనాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి దాతలు, పూర్వ విద్యార్థులు తమకు తోచిన సాయం అందిస్తున్నారు. దీనిలో భాగంగానే పలాస మండల విద్యాశాఖాధికారి సీహెచ్ శ్రీనివాసరావు, మాలతి దంపతులు విద్యాలయానికి రూ.20వేలు అందజేశారు. వీరి ఉదారతను పలువురు అభినందించారు. ఈ నిధులతో పునఃనిర్మాణం చేసిన భవనాలకు ఫ్యాన్లు, లైట్లు, ఇతర విద్యుత్సామాగ్రి కొనుగోలు చేయడానికి ఫోరం భావిస్తోంది. కార్యక్రమంలో ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారి, శిస్టు సోమనాథ్, మామిడి కోదండరావు ఉన్నారు.

## అలరించిన శాస్త్రీయ కచేరీ

**ఇచ్ఛాపురం, జూన్ 29 (వార్త):** జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా మహతి సాంస్కృతిక కళా సేవా సంస్థ సలహాదారుడు దూట్ల వెంకటేశం, చండుపుట్టుగా ఉద్దానం కళాకారులు ఆధ్వర్యంలో శాస్త్రీయ కచేరి ఆకట్టుకుంది. వయోలిన్‌పై మహతి సంస్కృతిక కళా సేవా సంస్థ వ్యవస్థాపకులు ప్రధాన కార్యదర్శి తిప్పన ధనంజయ రెడ్డి(టి బరంపురం), మృదంగంపై గౌనప చందనం ( కవిటి) కచేరీ చేశారు. గాత్రం మనికంఠ పట్నాయక్, కీ బోర్డు హరిదాస్, తబలా నారాయణ, వయోలిన్ అమృత వర్షిని. పేడ్స్ మోహన్ వాయిద్య సహకారాన్ని అందించారు. జగన్నాథ స్వామి వారికి వరాహ స్వామి అవతారంలో, బలభద్ర స్వామి పరశురాముడు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.




## కూర్మావతారంలో జగన్నాథుడు

**శ్రీకాకుళం, జూన్29 (వార్త):** జగన్నాథ రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా శనివారం జగన్నాథ, బలభద్ర, సుభద్రా దేవిలు కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇల్లిసిపురంలోని గుండిచా మందిరంలో స్వామివారికి విశేష అలంకరణలు చేసిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సుభాష్ చంద్ర పండా ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులు పాటు వివిధ అవతారాల్లో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారని నిర్వాహకులు బాలు పాణిగ్రాహి తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.



## భూసమస్యకు శాశ్వత పరిష్కారం

**మందస, జూన్ 27(వార్త):** మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీ పద్మాపురం రెవెన్యూ పరిధిలో గిరిజన రైతులు, కొంతమంది రైతులు ఎన్నాళ్లుగానో భూ సమస్య ఉంది. ఈ సమస్యను రెవెన్యూ అధికారులు చొరవ చూపి పరిష్కరించారు. భూ సమస్యపై ఇరు వర్గాలు వారి భూములు విషయమై హద్దులు చూపించమని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు స్థానిక తహశీల్దార్ మిస్క శ్రీకాంత్, డివిజనల్ సర్వే ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్ జాయింట్ బృందం, పోలీసులు బుడారిసింగి గ్రామపంచాయతీ పద్మాపురం రెవెన్యూ పరిధిలో 341, 355, 357, 361 సర్వేనెంబర్ లో ఉన్న కదంబాల సత్యనారాయణ, తల్లాప్రగడ లక్ష్మణరావు, గిరిజన రైతుల వద్ద ఉన్న రికార్డ్స్ ను తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి వారికి వివరించి, ఇరు వర్గాల మధ్యన హద్దుల సమస్యకు సామరస్యపూర్వకంగా శాశ్వత పరిష్కారం చూపించారు. గ్రామస్థులు, పెద్దలు అధికారుల సమక్షంలో భూములను పరిశీలించి



ఇరువురి హద్దులు నిర్ణయించి సమస్య పరిష్కారం చేశారు. ఎవరికి సమస్య లేకుండా ఇరువర్గాల భూములు హద్దులు నిర్ణయించి సమస్యకు ముగింపునిచ్చారు. ఈ సందర్భంగా బాధిత రైతులు కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో సర్వే ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మండల సర్వేర్ బాబురావు, ఏఎస్ఐ శేఖారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డొంకూరులో పూగురు తీత

**ఇచ్ఛాపురం, జూన్ 29 (వార్త):** బహుదానది నుండి వచ్చే వర్షపు నీరు పంట పొలాల్లో నిలువ ఉండడం వలన రైతులు పంట వేయటకు ఇబ్బందికరంగా ఉండడంతో రైతుల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ బుడ్డ మోహనంగి, సర్పంచి ప్రతినిధి రిషి కళ్యాణ్, జనసేన పార్టీ నాయకులు చీకటి కృష్ణయ్య ఆధ్వర్యంలో డొంకురు గ్రామంలో సముద్రపు పొగరును జెసిబి సహాయంతో తవ్వించారు. పంట పొలాల్లో ఉన్న నీరుని సముద్రానికి మళ్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దున్న గురుమూర్తి, బాలరాజు, శివంగి మోహన్ రావు బైపల్లి మోహన్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546